# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 145

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | గురువారం 14 నవంబర్ 2024 | పేజీలు 4


## సుడా మాస్టర్ ప్లాన్‌పై సమావేశం



3

# నరేందర్ Vs హరికృష్ణ



## ఇద్దరిలో ఎవరు..?

- ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ కసరత్తు
- నలుగురి పేర్లపై ఎస్కే టీం సర్వే
- నరేందర్ రెడ్డి, హరికృష్ణ గౌడ్ మధ్యే పోటీ
- త్వరలోనే ప్రకటించే అవకాశం

“ కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ పార్టీలో గట్టి పోటీ నెలకొన్నది. అధికార పార్టీ కావడం.. అధికారంలోకి వచ్చి ఏడాది కూడా గడవక పోవడం వంటి కారణాలతో పలువురు ఆశావహులు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా పార్టీ నాయకత్వం అవకాశం కల్పిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉంటామని సంకేతాలనిచ్చారు.

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని త్వరగా తేల్చే పనిలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిమగ్నమైంది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోకపోతే తప్పుడు సంకేతాలు పోయే ప్రమాదం ఉందని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల కంటే ముందుగానే రంగంలోకి దిగింది. పార్టీ అభ్యర్థిత్వం ఆశిస్తున్న వారిలో ప్రధానమైన నలుగురి పేర్లను సునీల్ కనుగోలు బృందానికి అప్పగించి సర్వేకు ఆదేశించారని సమాచారం. ఈ మేరకు జరిపిన సర్వేలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ కు మాత్రమే గ్రాడ్యుయేట్ల మద్దతు లభిస్తోందంటూ నివేదికను సిద్ధం చేశారని సమాచారం. ఈ ఇద్దరు ఇప్పటికే ఎన్ రోల్ మెంట్ విషయంలో పోటాపోటీగా నమోదు చేయించిన నేపథ్యంలో ఎవరికి టికెట్టు కేటాయించినా సానుకూల ఫలితం రావచ్చనే దిశగా ఎస్ కే టీం పీసీసీకి నివేదిక సమర్పించిందని విశ్వసనీయంగా తెలిసింది.



2

## గ్రూప్-3 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లాలో గ్రూప్ 3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గ్రూప్-3 పరీక్షకు విధులు కేటాయించిన అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఆలస్యంగా వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని అధికారులను ఆదేశించారు. విధులు కేటాయించబడిన అధికారులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లు పరిశీలించాలని అన్నారు. పరీక్ష నిర్వహించే తేదీల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అభ్యర్థుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బస్సుల సంఖ్యను పెంచాలని ఆర్టీసీకి సూచిం చారు. అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. గుర్తింపు కార్డులను సరి చూసి అభ్యర్థులను పరీక్షకు అనుమతించాలన్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు పరీక్ష కేంద్రాల్లో తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్-3 పరీక్ష నిర్వహణ ప్రాంతీయ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, వరలక్ష్మి పాల్గొన్నారు.




**కులవృత్తులను గౌరవంగా చేసుకోవాలి..**

- మేయర్ సునీల్ రావు

4



## ఎన్జీవో ఉద్యోగులందరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలి..

**టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వెటర్నరీ అండ్ ఎనిమల్ హస్బెండ్రీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా డాక్టర్ నల్ల లింగారెడ్డి ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఏ వినోద్ కుమార్ ఎన్నికైన సందర్భంగా టిఎన్జిఓల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనలో కూడా టిఎన్జీవో సంఘం ముందు ఉంటుందని సభ్యత్వం అంటే డబ్బులు కాదు పునాది రాళ్ల సేకరణ ప్రశ్నించే పోరాట యోధుల సమీకరణ అని ప్రతి నెల మొదటి తారీకున జీతాలు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. జిల్లా కలెక్టర్‌పై దాడులు జరిగితే సామాన్య ఉద్యోగుల పరిస్థితి ఎలా ఉంటుందని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని ఉద్యోగులందరికీ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావు, జెడి వేణుగోపాలరావు, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు సర్దార్ హర్మేందర్ సింగ్, గిరిధర్ రావు, జగన్ గౌడ్, హరిప్రియ, విజయలక్ష్మి, రాజు, పోచయ్య, ఉద్యోగ సంఘ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే తనిఖీ



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కుల గణన సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ లో బుధవారం రోజు పర్యటించి... బోయవాడ, మార్కెట్ ఏరియా లో ప్రభుత్వం చేస్తున్న ఇంటింటి కుల గణన సర్వేను తనిఖీ చేశారు. పలు నివాస గృహాలకు స్వయంగా వెళ్లి కుల గణన జరుగుతున్న తీరును పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న తీరు మరియు వివరాలను ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వే ఫాంలో ఎన్యూమరేటర్లు పొందుపరుస్తున్న వివరాలను స్వయంగా తనిఖీ చేశారు. సర్వే పై ఎన్యూమరేటర్లకు పలు సలహాలు సూచనలు చేశారు.

# నరేందర్ వర్సెస్ హరికృష్ణ

- ఇద్దరిలో ఎవరు..?
- ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ కసరత్తు
- నలుగురి పేర్లపై ఎస్కే టీం సర్వే
- నరేందర్ రెడ్డి, హరికృష్ణ గౌడ్ మధ్యే పోటీ
- త్వరలోనే ప్రకటించే అవకాశం

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

**కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని త్వరగా తేల్చే పనిలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిమగ్నమైంది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోకపోతే తప్పుడు సంకేతాలు పోయే ప్రమాదం ఉందని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల కంటే ముందుగానే రంగంలోకి దిగింది. పార్టీ అభ్యర్థిత్వం ఆశిస్తున్న వారిలో ప్రధానమైన నలుగురి పేర్లను సునీల్ కనుగోలు బృందానికి అప్పగించి సర్వేకు ఆదేశించారని సమాచారం. ఈ మేరకు జరిపిన సర్వేలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ కు మాత్రమే గ్రాడ్యుయేట్ల మద్దతు లభిస్తోందంటూ నివేదికను సిద్ధం చేశారని సమాచారం. ఈ ఇద్దరు ఇప్పటికే ఎన్ రోల్ మెంట్ విషయంలో పోటాపోటీగా నమోదు చేయించిన నేపథ్యంలో ఎవరికి టికెట్టు కేటాయించినా సానుకూల ఫలితం రావచ్చనే దిశగా ఎస్ కే టీం పీసీసీకి నివేదిక సమర్పించిందని విశ్వసనీయంగా తెలిసింది.**

కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ పార్టీలో గట్టి పోటీ నెలకొన్నది. అధికార పార్టీ కావడం.. అధికారం లోకి వచ్చి ఏడాది కూడా గడవక పోవడం వంటి కారణాలతో పలువురు ఆశావహులు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా పార్టీ నాయకత్వం అవకాశం కల్పిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉంటామని సంకేతాలనిచ్చారు. అయితే వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బీఆర్ఎస్ ను ఓడించి స్థానాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానమైన కరీంనగర్ ఎమ్మెల్సీని చేజార్చుకోకూడదనే పట్టుదలతో ఉన్నది. సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరోమారు పోటీ చేసే అవకాశాలు లేకపోవడంతో పలువురు నేతలు తెరపైకి వచ్చినా పార్టీ అధినాయకత్వం మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోందని తెలుస్తోంది. కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి 3.58 లక్షల మంది గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నా అత్యధికంగా కరీంనగర్ జిల్లా నుంచే ఉండటంతో ఇక్కడి నేతలకే ప్రాధాన్యత లభించడం ఆనవాయితీగా మారింది. గత ఎన్నికల్లో కేవలం రెండు లక్షలలోపు మాత్రమే గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకోగా .. ఈసారి ఆశావహుల యత్నాలు ఫలించడంతో పెద్ద ఎత్తున ఎన్ రోల్ మెంట్ జరిగింది. దీంతో ఈసారి గట్టి పోటీ జరగడం ఖాయమనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.





### పరిశీలనలో నలుగురి పేర్లు..

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక గురించి చర్చ బయలుదేరగానే తొలుత ప్రచారంలోకి వచ్చిన పేరు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్ చార్జి వెలిచాల రాజేందర్ రావు. రాజేందర్ రావు తండ్రి గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలుపొందిన నేపథ్యం.. కాంగ్రెస్ పార్టీలో ధీటైన నేతగా ప్రచారం జరగడంతో ఆయన అభ్యర్థిత్వం దాదాపు ఖరారు అని పార్టీ వర్గాల్లో ముమ్మరంగా ప్రచారం జరిగింది. అయితే రాజేందర్ రావు ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలో పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో మరికొందరు తెరపైకి వచ్చారు. ప్రధానంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఇటీవలే స్వచ్ఛంద పదవీవిరమణ చేసిన పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి కేకే మహేందర్ రెడ్డి, నిజామాబాద్ జిల్లాకు చెందిన మరొక నేత పేరు పీసీసీ పరిశీలనలోకి వచ్చింది. ఈ క్రమంలో పీసీసీ నాయకత్వం కూడా ఈ పేర్లను పరిశీలించి క్షేత్ర స్థాయిలో ఎవరికి గ్రాడ్యుయేట్ల మద్దతు లభిస్తుందన్న విషయమై సర్వే చేయాలని సునీల్ కనుగోలు బృందానికి బాధ్యతలు అప్పగించారు.

### నాలుగు జిల్లాల్లో సర్వే..

పీసీసీ ఆదేశాల మేరకు ఈ బృందం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో నలుగురు పేర్లతో సర్వే చేశారని సమాచారం. ఈ మేరకు అన్ని చోట్ల కూడా నరేందర్ రెడ్డి, హరికృష్ణ గౌడ్ అభ్యర్థిత్వం పట్ల మాత్రమే స్పందన లభించిందని చెబుతున్నారు. మిగతా ఇద్దరి పేర్ల విషయంలో పెద్దగా స్పందన లభించలేదన్నది పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. గ్రాడ్యుయేట్లకు సంబంధించిన సమస్యలు, వాటిని పరిష్కరించగల సత్తా ఎవరికి ఉన్నదనే విషయంతో పాటు నిరుద్యోగులు, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన అంశాలపై అవగాహన ఎవరికి ఉందనే అంశాలతో ఈ సర్వే జరిగింది. గతంతో పోలిస్తే ఈసారి బీజేపీ, బీఆర్ఎస్ నుంచి కూడా గట్టిపోటీ ఎదురయ్యే అవకాశం ఉండటం.. పలువురు ఇండిపెండెంట్ గా పోటీ చేయడం వల్ల ప్రాధాన్యత ఓట్లు చీలిపోయి విజయావకాశాలు సన్నగిల్లే ప్రమాదం లేకపోలేదని ఎస్ కే బృందం గుర్తించింది. ఈ క్రమంలో ఎన్ రోల్ మెంట్ విషయంలో అధిక ప్రాధాన్యత ఇచ్చిన వారికే విజయావకాశాలు మెండుగా ఉంటాయని నిర్ధారించుకున్న క్రమంలో గ్రాడ్యుయేట్ల మద్దతును కూడగట్టుకున్న వారికే అభ్యర్థిత్వం కట్టబెడితే బాగుంటుందనే దిశగా ఈ బృందం ప్రతిపాదనలు చేసిందని సమాచారం. మార్చి 29న ఎమ్మెల్సీ పదవీకాలం ముగియనుండగా.. ఎన్నికకు సంబంధించి జనవరి మాసంలో నోటిఫికేషన్ .. ఫిబ్రవరిలో పోలింగ్ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో ఇతర పార్టీల కంటే ముందస్తుగానే అభ్యర్థిని ప్రకటించడం ద్వారా క్షేత్ర స్థాయిలో మరింత పట్టును పెంచుకోవచ్చనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ఈ సర్వేకు పూనుకున్నదని తెలుస్తోంది.

### ఇద్దరూ ఇద్దరే..

గ్రాడ్యుయేట్ ఎన్ రోల్ మెంట్ విషయంలో ఇటు నరేందర్ రెడ్డి, అటు హరికృష్ణ గౌడ్ ఇద్దరూ తీవ్రంగా పోటీపడ్డారు. ఈ కారణంగానే నియోజకవర్గ పరిధిలోని అన్ని చోట్ల కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బందిని నియమించుకుంటూ ఓటర్ల సంఖ్యను పెంచడానికి కృషి చేశారు. దీంతో గతం కంటే రెట్టింపుగా ఓటర్ల జాబితా సిద్ధమవుతోందని తెలుస్తోంది. నరేందర్ రెడ్డి తన అధ్యాపక, సిబ్బంది, విద్యాసంస్థల ప్రతినిధుల సహకారంతో లక్షకు పైగా ఎన్ రోల్ మెంట్ చేయించారని తెలుస్తుండగా.. దీనికి ధీటుగా హరికృష్ణ గౌడ్ కూడా తనకు మొదటి నుంచి ఉన్న సత్సంబంధాలు, పరిచయాల ద్వారా లక్షకు పైగా ఎన్ రోల్ మెంట్ చేయించారని చెబుతున్నారు. ఇద్దరూ కూడా ఏ మాత్రం తగ్గకుండా నిత్యం ప్రచారం కొనసాగిస్తూ మరోవైపు ఎన్ రోల్ మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో వీరిలో టికెట్టు ఎవరికి దక్కనున్నదనే విషయమై ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది. పైగా ఈ ఇద్దరికీ పార్టీలోని ముఖ్య నేతలతో సత్సంబంధాలు ఉండటం మరింత ఆసక్తిని కలిగిస్తోంది. నరేందర్ రెడ్డి ఇప్పటికే ఒక దఫా ఢిల్లీ వెళ్ళి రాగా.. హరికృష్ణ పీసీసీ, ఏఐసీసీ నేతలను కలుస్తూ తనవంతు లాబీయింగ్ చేస్తూనే మరోవైపు ప్రచారం కొనసాగించుకుంటున్నారు. ఇద్దరికిద్దరు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా చేపడుతున్న యత్నాలతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం ఎవరిని వరిస్తుందన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని కలిగిస్తోంది.

## విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలేది?

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం గందరగోళంగా ఉందని, ఓ పక్క ఫీజు బకాయిల విడుదల లేవని, మరోపక్క గురుకులా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ లు జరుగుతున్నాయని, ఎన్నికల్లో విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు,ల్యాప్ టాప్ హామీల అమలు పదకొండు నెలలు అయిన లేదని సిఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన వద్ద పెట్టుకొని సమస్యలు పరిష్కరించడం లేదని , ప్రజా విజయోత్సవాలకు ఖర్చు చేయడానికి ఉన్న పైసలు విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదలకు లేవా అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లో అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 కి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రజా విజయోత్సవ వేడుకలు 25 రోజులు నిర్వహిస్తున్న ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు ఎం చేసిందో చెప్పాలని, ప్రజా విజయోత్సవల పేరిట వృధా ఖర్చు చేయడం కంటే ఫీజు బకాయిలు విడుదల చేస్తే విద్యార్థి లోకం, బడ్జెట్ కళాశాలల సిబ్బంది సంతోషిస్తారని అన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి రామరాపు వెంకటేష్,మచ్చ రమేష్, నగర కార్యదర్శి




మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్ రెడ్డి, శ్రావణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పథకాలకు, కులగణనకు సంబంధం లేదు

- బీసీ రిజర్వేషన్ల పెంపునకే సమగ్ర కులగణన
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న సమగ్ర కులగణనలో ఎలాంటి అపోహాలకు, ఎలాంటి సందేహాలకు తావు లేకుండా బీసీ కులాల ప్రజలంతా సమగ్ర కులగణలో పాల్గొని బీసీ కులాల లెక్కలు తేలడానికి సహకరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ కులాల లెక్కలు జరగకుండా అనేకమంది రాష్ట్రవ్యాప్తంగా అనేక రకాలుగా కుట్రలు చేస్తున్నారని, ఈ కుట్రలను చేదించి బీసీలంతా నిరంతరం అప్రమత్తతో ఉండి పుట్టిన కులాన్ని తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. సమగ్ర కులగ నన సేకరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై కులగణన వ్యతిరేకులు, అక్కడక్కడ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అట్లాంటి వారిని గుర్తించి చట్టపరంగా ప్రభుత్వం వెంటనే వారిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్ పట్టణంలోని ప్రెస్క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన 'కులగనణ చైతన్య సదస్సు' జరిగింది. ఈ సదస్సుకు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కులగణ నపై కొందరు కావాలనే లేనిపోని అపోహాలు సృష్టించి ప్రజల్ని తీవ్ర గందరగోళం లోకి నెట్టివేస్తున్నారని, కులగణనలో పేర్కొన్న ఆర్థికపరమైన అంశాలు చెబితే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు దక్కవని, భవిష్యత్తులో ఉన్నటువంటి సంక్షేమ పథకాలు కూడా రద్దు చేస్తారని అబద్దపు ప్రచారాన్ని కొంతమంది పదేపదే కావిస్తూ సమగ్ర కులగణన సంపూర్ణంగా జరగకుండా కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి జీఎస్ ఆనంద్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు, జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు రాచమల్ల రాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాకార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల అంజయ్య గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షులు మాదాసు సంజీవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్, వట్టి సుధాకర్, ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# సుడా మాస్టర్ ప్లాన్‌పై సమావేశం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో ఉన్న సుడా (శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్) కార్యాలయంలో 2041 సంవత్సరం వరకు పెరిగే జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించే మాస్టర్ ప్లాన్ తయారీపై స్టేక్ హోల్డర్స్ మీటింగ్ నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కమిటీ రెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), నగరపాలిక కమిషనర్ చాహత్ వాజ్ పేయి, సీపీఓ కోటేశ్వరరావు, డీటీ సీపీఓ ఆంజనేయులు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీడీఎఫ్ కన్సల్టెన్సీ న్యూఢిల్లీ వారు 2041-మాస్టర్ ప్లాన్ పై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై మార్పులు, చేర్పులకు వివిధ శాఖల నుంచి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. తుది మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి త్వరలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు పేర్కొన్నారు. రెసిడెన్షియల్, కమర్షియల్ , ఇండస్ట్రియల్ జోన్ల విభజన, నేషనల్ హైవే, జాతీయ రహదారి తదితర అంశాలపై చర్చించారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ నగరం రోజురోజుకు విస్తరిస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కార్పొరేషన్ నుంచి గ్రేటర్ కరీంనగర్ దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. జనాభా పెరిగినప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనలో 2041 వరకు అమలు చేసేలా సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సుడా పరిధిలో కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు కొత్తపల్లి మున్సిపాలిటీ ఉండగా.. ఇప్పుడు కొత్తగా హుజురాబాద్, చొప్పదండి, జమ్మికుంట మున్సిపాలిటీలు, 147 గ్రామాలు వస్తాయన్నారు. దీనిపై త్వరలో పబ్లిక్ రిప్రజెంటివ్స్ తో సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కొత్తపల్లి, కరీంనగర్ మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్.. దమ్ము ఉంటే మోడీకి వ్యతిరేకంగా

# మహారాష్ట్రలో ప్రచారం చేయ్

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెల్లాలేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విషం చిమ్మడం మాజీమంత్రి కేటీఆర్ కు అలవాటుగా మారిందని, ఈ పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు. బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ దమ్ము, ధైర్యం ఉంటే మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ప్రచారం చేయాలని సవాల్ విసిరారు. ఆ దమ్ము లేకనే మహారాష్ట్రలో కాంగ్రెస్ కు ఓటు వేయొద్దని కేటీఆర్ చెబుతున్నారని, అంటే బిజెపితో వారికి లాలూచీ ఉందన్న విషయం స్పష్టంగా బయటపడు తున్నదని పేర్కొన్నారు. చివరికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన శరత్ పవర్ తరఫునైనా మహారాష్ట్రలో ప్రచారం చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం, లోక్ సభ ఎన్నికల్లో సీట్లు కోల్పోయినా వారిలో పాయచిత్తం కనిపించడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల నాటకాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని, అధికారం కోల్పోయినా వారి పొగరు వంగలేదని మండిపడ్డారు. ఉనికిని చాటుకునేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వంపై నిత్యం విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతు న్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చిదిద్దుతుంటే, బీఆర్ఎస్ నేతలు దీన్ని ఒర్వడం లేదని విమర్శించారు. ప్రజల్లో ఎక్కడ తమ ఉనికి కనపడకుండా పోతుందనే భయంతోనే ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అమృత్ 2.0 టెండర్లలో అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికే టెండర్లు ఖరారు అయ్యాయని స్పష్టం చేశారు. అమృత్ 2.0 పనులకు రీటెండర్ పిలిచేలా చేసిందే కేటీఆర్ అని మండిపడ్డారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడితే ప్రజల్లో ఉన్న పరువు పోవడం ఖాయమని వెలిచాల రాజేందర్ రావు పలికారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# మౌలానా ఆజాద్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**టీఎస్ మెసా రాష్ట్ర అధ్యక్షుడు ఫారుఖ్ అహ్మద్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఒక దేశం అభివృద్ధి చెందాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యమని చాటి చెప్పి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి చదువు ఆవశ్యకత గొప్పదని విద్యాభివృద్ధిలో విప్లవాత్మకమైన గుణాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత భారత తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ కి దక్కుతుందని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ భట్టాపురం మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి కరీంనగర్ పట్టణంలోని ఫిలిం భవన్ లో తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీఎస్ మేసా) జిల్లా శాఖ కన్వీనర్ మహమ్మద్ అబ్దుల్ జమీల్ ఆధ్వర్యంలో జాతీయ విద్యాదినోత్సవం, జాతీయ మైనార్టీ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వతంత్ర సమరయోధుడు, భారతరత్న, భారత తొలి విద్యాశాఖ మంత్రి ఆయన దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలు పెంచేందుకు విశేషంగా కృషి చేస్తుందన్నారు. విద్యా దినోత్సవ కార్యక్రమ కన్వీనర్ అబ్దుల్ జమీల్, తౌఫిక్ రహమాన్ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ విద్య విధానాన్ని ఐఐటీలను స్థాపించడం యూజీసీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, సన్మాన గ్రహీతలు మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా రంగంలో చేసిన సేవను కృషిని గుర్తుచేశారు. ఉన్నతమైన లక్ష్యంతో విశేషంగా సేవలందిస్తూ రాణిస్తున్న 41 మంది ఉపాధ్యాయులకు, మౌలానా ఆజాద్ జయంతి సందర్భంగా ప్రశంసా పత్రాలను మెమొంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఏజాజ్, కరీంనగర్ అధ్యక్ష ప్రధాన




కార్యదర్శులు నిసార్ మహమ్మద్‌ఉమర్ అలీ, పెద్దపెల్లి అధ్యక్షులు అఫ్జల్ మోహియోద్దీన్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు షాహిద్, రాష్ట్ర బాధ్యులు మహమ్మద్ ఫయాజ్, అయ్యుబ్ ఖాన్, జలాలుద్దీన్ అక్బర్, మసూద్ మీర్జా సర్వర్ షాబియబాని తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో 15 పర్సంట్ కమీషన్ పాలన

### కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి సంజయ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణలో 'కమీషన్ల' పాలన కొనసాగుతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రతి పనిలో నూ, కాంట్రాక్టుల్లోనూ 15 శాతం కమీషన్ తీసుకుంటూ తెలంగాణను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదన్నారు. అయినప్పటికీ అన్ని హామీలు అమలు చేస్తున్నట్లుగా మహారాష్ట్ర ఎన్నికల్లో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి యాడ్స ఇస్తూ మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి ప్రకటించినప్పటికీ..తెలంగాణలో రుణమాఫీ అమలు చేసినట్లుగా మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ సొమ్మును ఖర్చు చేస్తూ తెలంగాణ ను మరింత దివాళా తీయిస్తున్నారని మండిపడ్డారు. ముస్లిం రిజర్వేషన్ల అమలు చెల్లదని సుప్రీంకోర్టు కొట్టేసినప్పటికీ మైనారిటీ రిజర్వేషన్ల అమలు పేరుతో మహారాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తోందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాగపూర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. కర్నాటక బీజేపీ ప్రతిపక్ష నేత నారాయణస్వామి, హిమాచల్ ప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాజీవ్ బిందాల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగడి మనోహర్ రెడ్డి లతో కలిసి బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ సొమ్మును వెచ్చించి మహారాష్ట్రలో యాడ్స ఇచ్చారు. కానీ ఆ యాడ్స లో ఆరు గ్యారంటీల ఊసే లేదు. తప్పుడు హామీలతో ఇక్కడ ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారు. అందుకే వాస్తవాలు చెప్పేందుకే మీ ముందుకొచ్చానన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు చేయనేలేదు.

## 16న టీపీసీసీ అధ్యక్షుడి పర్యటన

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా కాంగ్రె స్ కార్యాలయం ఇందిరా గార్డెన్స్ వేదికగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. సమగ్ర కుటుంబ సర్వే, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సమన్వయం తదితర అంశాల పై చర్చించనున్నారు. ఉ.11 గం.కు ప్రారంభంకానున్న ఈ సమావేశానికి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ స్థాయి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, సుడా చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, మాజీ శాసనసభ్యు లు, పార్లమెంట్/అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధులు, నగర/పట్టణ, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా/నగర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల మరియు విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సకాలంలో విచ్చేయగలరని జిల్లా కాంగ్రెస్ పక్షాన విజ్ఞప్తి చేశారు.

# కులవృత్తులను గౌరవంగా చేసుకోవాలి..

- మేయర్ సునీల్ రావు
- వాషింగ్ మిషన్, హైడ్రో ఎక్స్ట్రాక్టర్, టంబుల్ డ్రైయర్ యంత్రాలను వినియోగంలోకి..



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కుల వృత్తిలో సమస్యలను తట్టుకోలేక చాలా మంది కుల వృత్తులకు దూరమౌతున్నారని... అలాంటి కుల వృత్తులు గర్వంగా చేస్కోవాలనే ఆలోచనతోనే అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్ నిర్మాణం చేశామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ అభివృద్ధి లో భాగంగా బుధవారం రోజు 34 వ డివిజన్ గోదాంగడ్డ ధోభీ ఘాట్ ను కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు. నగరపాలక సంస్థ ద్వారా 2 కోట్ల రూపాయల నిధులతో యాత్రీకృత ధోభీ ఘాట్ నిర్మాణం చేసి... గతంలోనే ప్రారంభం చేశారు. సిఐజీ విద్యుత్ సమస్యను పరిష్కరించి బుధవారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్, మేయర్ యాదగిరి సునీల్ రావు అధునాతన యంత్రాలను ఆన్ చేసి యాంత్రీకృత ధోబీ ఘాట్ ను వాడుకలోకి తెచ్చారు. అనంతరం ధోభీ ఘాట్ లోని 3 వాషింగ్ మిషన్లు, 3 హైడ్రో ఎక్స్ట్రాక్టర్, 2 టంబుల్ డ్రైయర్, సారీ రోలర్, బెడ్ షీట్ రోలర్, 2 మ్యాన్వల్ ఐరన్ టేబుల్స్, 2 వాక్యూమ్ ఐరన్ టేబుల్స్ యంత్రాల పనితీరును స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్ వినియోగం పై రజక సంఘ నాయకులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అధునాతన యాంత్రీకృత ధోభీ ఘాట్ లో ఒక గంటకు 240 దుస్తులు, ఒక్క రోజుకు 2500 దుస్తువులు వాషింగ్ చేస్కునేలా ధోబీ ఘాట్ లో నగరపాలక సంస్థ ద్వారా సౌకర్యం కల్పించారు. లో లెవల్ లో స్థలం అనుకులతను బట్టి మరో అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్ నిర్మాణం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... నగరపాలక సంస్థ ద్వారా నిర్మాణం చేసిన అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్ ను సక్రమంగా వినియోగించుకొని కుల వృత్తిని కొనసాగించాలన్నారు. కుల వృత్తిని ప్రోత్సహించి... రజకులు గర్వంగా బ్రతికేలా.. ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకూడదని నగరపాలక సంస్థ ద్వారా 2 కోట్ల నిధులతో మాడ్రన్ ధోబీ ఘాట్ నిర్మాణం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ షకీరా అంజూమ్ బర్కత్ అలీ, రజక సహాకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, డివిజన్ వాసులు ఉయ్యాల శ్రీనివాస్, ఉపేంధర్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఖేల్ ఉత్సవ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** క్రీడలతో విద్యార్థులకు చాలా లాభాలు జరుగుతాయని ప్రత్యేకంగా దృఢ సంకల్పంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించవచ్చునని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ టైవీటాట్స్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఖేల్ ఉత్సవ్ ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్లాల్నెహ్రూ భారతదేశానికి ఎనలేని సేవలందించారని మరియు రూపొందించిన ప్రణాళికల ద్వారా భారతదేశం అభివృద్ధిపథంలో పయనిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు.



## యువతకు ఫ్రీ యాప్

### ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నరేందర్ రెడ్డి ప్రచారం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఆదిలాబాద్ తెలంగాణలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్‌తో రూపొందించిన ప్రత్యేక యాప్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో పలు ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలలతో పాటు గ్రంథాలయంలో పలువురు పట్టభద్రులను ఉపాధ్యాయులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతూ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేసే విధంగాకృషి చేస్తానని పేర్కొన్నారు .. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఆన్‌లైన్‌లో వీడియో క్లాసెస్ , టెస్ట్ పేపర్లు,స్టడీ మెటీరియల్‌ను అందచేయడం జరుగుతుందన్నారు. వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రంథాలయాలల్లో ప్రభుత్వం తరుపున ఉచితంగా మధ్యాహ్నం భోజనంతో పాటు మహిళలకు, పురుషులకు వేర్వేరు రీడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేసే విధంగా తన మేనిఫెస్టోలో పెట్టుకున్నట్లు వెల్లడించారు. నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందన్నారు.



## జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రకాశ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొత్త ప్రకాశ్ ను 2024-2026 సం వత్సరాల పదవి కాలానికి ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొత్త ప్రకాశ్‌ను జిల్లా అ ధ్యక్షులు కన్న కృష్ణ నియమిస్తూ నియా మక పత్రం తొడుపునూరి తిరుపతి ద్వార బుదవారం అందచేసారు. తన నియామకానికి సహకరించిన అద్యక్షులు కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొముర వెల్లి వేంకటేశం, కోశాధికారి పడమటిం టి శ్రీనివాస్, అవోప రాష్ట్ర సలహా దారుడు గంజి స్వరాజ్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి లు పీవి రాజ్ కుమార్, బెతి మహేందర్ రెడ్డి, జిల్లా అవోప అధ్యక్ష, కార్యదర్శులు పివి రామకృష్ణ, కొండూరి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు జనార్ధన్ గౌడ్, నరేందర్ అభినందనలు తెలిపారు.